

''మే ఐ కమిన్ సర్?''

వీణతంత్రులు మ్రోగినట్లుంది ఆ స్వరం.

కళ్ళెత్తి చూశాడు కామేశ్వరరావు.

కళ్ళు చెదిరే అందం తన ఆహ్వానం కోసం గుమ్మం ముందు వయ్యారంగా నిలబడివుంది.

అందాన్నెప్పుడూ కాదనే అవాటు లేదు కామేశ్వరరావుకి. అది అతగాడి వీక్‌నెస్.

''ప్లీజ్ కమిన్''

అందం నెమలిలాగా నడిచి వచ్చి ఎదురు సీట్లో కూర్చుంది.

కామేశ్వరరావుకు మాట పడిపోయింది. ఎంతో మందిని చూశాడుగానీ మరీ ఇంత అందమైన పొరపను చూడలేదు. ఇంతవరకూ ఆ అమ్మాయే అంది. నా పేరు వైజయంతి. వయస్సు పదహారు. ఇంకా ఉద్యోగం చేసే వయసు రాలేదుగాని, ఒంటరి దాన్ని ఏదో ఒక పని చెయ్యక తప్పదు. మీరు దయదలిస్తే మీ క్రింద పనిచేద్దామని వచ్చాను.

కామేశ్వరరావు గుండెలు గడగడలాడుతున్నాయి 'ఏమిటీ ఈ పిల్ల భావం!'

''మీకేం పనిచేయటం వచ్చు. ఐ మీన్ మీ అర్హతలేమిటీ?''

''ఇంటర్ ఇంగ్లీషు మీడియమ్, టైపు, షార్ట్‌హాండ్ ఇంకా షనంటూరా, ఉద్యోగం ఇస్తే మీరేపని చెప్పినా చెయ్యటానికి సిద్ధంగా ఉన్నాను.''

కామేశ్వరరావు ఇంకా కాదనలేకపోయాడు.

ప్యూన్‌ని పిలిచి రెండు డ్రింకులు, మేనేజర్‌ని పిలిచి అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ తెప్పించాడు.

వైజయంతి ఆ క్షణం నుంచే కామేశ్వరరావు పిఏగా మారిపోయింది.

* * *

వారం రోజులు ఆలోచించి కామేశ్వరరావు ఒక వలపన్నాడు.

బెల్ మోగింది. వైజయంతి హాజరు.

''మిస్ వైజయంతి రేపటి నుండి రెండు రోజులు మనం మద్రాసు కాంపుకెళుతున్నాం. హేవ్‌యూ ఎనీ అబ్జక్షన్''

''నాటెటాల్ థ్యాంక్యూ సర్. వక్కదానికి ఇంటిదగ్గర బోరు కొట్టేస్తుంది. అయామ్ రడీ.''

ఫస్టుక్లాస్ కంపార్ట్‌మెంట్ కూపేలో అందమైన ఆడపిల్లతో ఏకాంతంగా అర్ధరాత్రి ప్రయాణం.

మగాడు ఎడ్వాన్సయిపోవటానికి అంతకన్నా అవకాశం లేదు.

అయినా కామేశ్వరరావు ఆలోచిస్తున్నాడు.

దానికి కారణముంది. గతంలో జరిగిన దాన్ని గురించి కొద్దిగా జంకార్పి వస్తుంది.

వైజయంతికి ముందు శారద అనే అమ్మాయి కామేశ్వరరావుకి పియే గా ఉండేది. చాలా చక్కటి పిల్ల. కానీ ఎడ్వాన్సుడు కాదు వైజంతి లాగా.

ప్రలోభం కొద్దీ ఇలాగే హోటల్‌కి పిలిచి చెయ్యి పట్టుకున్నాడు. చెంప పగిలింది. మర్నాటి నుండి శారద ఉద్యోగానికి రాలేదు. ఇదో కొత్త అనుభవం కామేశ్వరరావుకి తన క్రింద పనిచేసే కంటికి నదురైన చాలా మంది ఆడవాళ్ళని ట్రై చేశాడు. కొంత మంది లొంగి వచ్చారు. కొంత మంది ముందు బెట్టుపోయి తరువాత సర్దుకొన్నారు. కొంత మంది ఉద్యోగానికే గుడ్ బై కొట్టి కామ్‌గా వెళ్ళిపోయారు. కాని అలా శారదలాగా ఎవరూ చేయలేదు. అందుకే కామేశ్వరరావు వైజయంతి విషయంలో కొద్దిగా బెదురుతున్నాడు.

మద్రాసులో పని ముగిసిన తరువాత తిరుగు ప్రయాణంలో వైజయంతి అంది.

''బాస్ మీరు తమాషా మనుషులు''

''వై''

''ఇంతకుముందు ఎన్నో సార్లు నేనిలా ఒంటరిగా పక్కన మగవాళ్ళతో ప్రయాణం చేశాను. అందరూ తుంటరి వెధవలే. మీ లాంటి బుద్ధిమంతులని నేనింతవరకు చూడలేదు.''

కామేశ్వరరావు గుండె కొట్టుకుంది.

''ఏం చేశారు వాళ్ళు?''

''యూ నాటీ. మొగాడు ఆడదాన్ని చేసే పని వెనెలా చెప్పగలను. కావాలంటే మీరు ట్రై చేయండి చేప్తాను.''

''ఏం చెప్తావు. చెంప పగలకొడతావు కాబోలు.''

గల గల నవ్వింది వైజయంతి ''యూ ఆర్ రాంగ్. మిమ్మల్ని మాత్రం కొట్టలేను. యూ ఆర్ మై ...'' అని వచ్చి వళ్ళో కూర్చొంది.

కామేశ్వరరావుకి కాస్త అడ్డు తొలగిపోయింది. ఒరిజినల్ ఫారమ్‌లోకి వచ్చేశాడు.

హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ఎక్కడా ఆగకుండా వేగంగా చీకటి మార్గాన్ని చీల్చుకుంటూ పరుగెత్తుతుంది రొప్పుకుంటూ రోజుకుంటూ అర్ధరాత్రి... అందమైన మగువ... ఒంటరితనం.. తుంటరి కోరికలు తలదాకా ఎక్కి ఉన్నాయి. వద్దన్నకొద్దీ పెగ్గుమీద పెగ్గు పోస్తుంది వైజయంతి. నిషా నరనరాల్లోకి ఎక్కి ఉంది.

కామేశ్వరరావు చిలిపి చేష్టల కద్దుపడుతూ అడిగింది వైజయంతి ''ఇంత అడ్వాన్స్‌గా ఉన్నారు. ఇంతకుముందు ఎంత ఎక్స్‌పీరియన్స్ ఉందో!''

కామేశ్వరరావు తన కామ చరిత్ర అంతా పూసగుచ్చినట్లు చెప్పాడు ఒక్క శారద విషయం వదిలిపెట్టి.

''అబ్బో పెద్ద ప్లేబాయే'' అని ఆశ్చర్యపోయింది వైజయంతి.

తెల్లవార్లు ఇలా మాటలతోనేనా మరి కాలక్షేపం అని కూడా అంది మరో పెగ్గు మందు అందించి.

కామేశ్వరరావు దగ్గరకు రాగానే సీరియస్‌గా అంది ''మరి నేను విన్న మాట అబద్ధమా.. మీ దగ్గర పనిచేసే శారద అనే అమ్మాయి మిమ్మల్ని కొట్టి మీ మొహాన రిజిగ్నేషన్ పారేసి పోయిందటగా!''

షాక్ కొట్టినట్లయింది కామేశ్వరరావుకి శారద మాటరాగనే వంట్లో రక్తం చల్లబడింది. నిషా దిగిపోయింది. మనిషి పూర్తిగా అశక్తుడయిపోయాడు.

నిరాసక్తంగా వైజయంతిని అందుకోబోయాడు ఆవిడ తొందర చేస్తుంటే.

పది నిమిషాల తర్వాత చటుక్కున లేచింది వైజయంతి.

ఛీ.. ఛీదర.. మీరేం మగాళ్ళు'' ఉలిక్కిపడ్డాడు కామేశ్వరరావు. ఒక ఆడది తనని ఇంత మాటలనడమా!

వైజయంతి ఇంకా అంది అసహ్యంగా మొహంపెట్టి నాదే బుద్ధి తక్కువ. నువ్వింత బుద్ధుడివనుకోలేదు. ఈ మాత్రం దానికే నీకు ఊళ్లో ఉన్న ఆడవాళ్ళందరూ కావల్సివచ్చారా?

నీ లాంటి ముసలి కోతి దగ్గర పనిచేయటంలో నాకే కాదు ఏ ఆడదానికి సుఖం ఉండదు. వస్తా వెళ్ళే ముందు ఒక్క సలహా. ఇంకముందెప్పుడూ తగుదునమ్మా అని ఇలా అమ్మాయిలవెంట పడకు. నేను గనక సరిపోయింది. ఈ సారి వచ్చేది మొహాన ఉమ్మేయగలదు. అని విసవిసా దిగిపోయింది అప్పుడే వచ్చిన బెజవాడ ప్లాట్ ఫారం మీదకి. కామేశ్వరరావు హైద్రాబాద్ పోయినదాకా మనిషి కాలేకపోయాడు.

హైద్రాబాద్ పోయినా మనుపటి మనిషి కాదు. అనుక్షణం భయం, ఇన్‌ఫీరియారిటీ ముఖ్యంగా ఆడదాన్ని చూస్తే కాళ్ళు వణకుతున్నాయి ఇపుడు పియ్యేగా

చీకటి మార్గాన్ని చీల్చుకుంటూ పరుగెత్తుతుంది రొప్పుకుంటూ రోజు కుంటూ... అర్ధరాత్రి అందమైన మగువ... ఒంటరితనం తుంటరి కోరికలు తలదాకా ఎక్కివున్నాయి. వద్దన్న కొద్దీ పెగ్గు మీద పెగ్గు పోస్తుంది

మగవాడిని వేసుకున్నాడు మొదటిసారి.

* * *

"ఏమిటీ ఈ మధ్య మీరు అదోలాగా ఉంటున్నారు?" అని అడిగింది లక్ష్మి

లక్ష్మి కామేశ్వరరావు తాళి గట్టిన భార్య.

భారతనారికి ఉండాల్సిన గుణాలన్నీ లక్ష్మిలో సెంట్‌పర్సెంటు ఉన్నాయి. లేకపోతే కామేశ్వరరావుకి ఈపాటికి ఎప్పుడో ఉద్వాసన అన్నా ఇచ్చేది. మరోదారి అన్నా వెదికేది. 'పతియే ప్రత్యక్ష దైవం' అని నమ్మిన ఇల్లాలు మరి తన దైవం ఊళ్ళో ఆడవారికి 'దయ్యం' అని తెలిసి కూడా సంసారం చేస్తుందంటే అది ఆవిడకు వంశపారంపర్యంగా స్త్రీజాతి నుండి సంక్రమించిన సహనానికి ఉదాహరణ.

పెళ్ళయిన కొత్తల్లో కామేశ్వరరావు విషయం తెలిసి బాధ పడింది. సరిదిద్దుదామని ప్రయత్నించింది. సఫలంగాక తానే సర్దుకుపోవటం నేర్చుకుంది.

బైట ఎన్ని అగడాలు చేసినా కామేశ్వరరావు ఇంటిపట్టున లక్ష్మికి లొంగి ఉంటాడు. అదొక్కటే తృప్తి ఆమెకు. దానికి తోడు బంగారం లాంటి ఇద్దరు పిల్లలు. మగ పిల్లలు వాళ్ళ భవిష్యత్తును గురించి భయపడుతుంది లక్ష్మి. తండ్రి నీడ వాళ్ళ మీద పడకుండా ఉంటుందా?!

కామేశ్వరరావువీక్‌నెస్ లక్ష్మికి ఒక్కోసారి ఆశ్చర్యంగా ఉంటుంది. బైట అంతమందితో తిరిగివచ్చినా ఇంటి దగ్గిర కూడా తాను కావాలి దాదాపు ప్రతి రోజూ!

కానీ ఈ మధ్య తన బెడ్‌రూమ్‌లోకే రావటం లేదు! అర్ధరాత్రిళ్ళు వంటరిగా కూర్చుని ఒకటే పనిగా



సిగరెట్లు తాగేస్తున్నారు.

ఆ రోజు రెడ్ హాండెడ్‌గా పట్టుకొంది భర్తని లక్ష్మి.

లక్ష్మి అలంకరణ చూసి కామేశ్వరరావుకి మతి పోయింది.

పల్చటి పాల నురుగులాంటి షిఫాన్ చీరె లోపలి అందాలన్నీబైటికి ఉబికి వచ్చేటట్లు అలంకరించుకుంది. తల్లో తట్టెడన్ని మల్లెపూలు. కన్నార్పకుండా చూస్తున్న కామేశ్వరరావు పక్కన కూర్చుని సిగ్గుపడుతూంది లక్ష్మి "ఇవాళ మన పెళ్ళి రోజు. సరిగా అయిదేళ్ళయింది మన పెళ్ళయి."

"అవును కదూ" అన్నాడు కామేశ్వరరావు తడబడుతూ. దగ్గరకు వచ్చిన భార్యను అంటుకోవడానికి భయపడుతున్నాడు కామేశ్వరరావు.

ఈ లక్ష్మి కూడా తనని మెంటల్‌గా అసహ్యించుకోవటం లేదుగదా. ధయిర్యం చేసి అడిగాడు కామేశ్వరరావు లక్ష్మి! నేనొక ప్రశ్న అడుగుతాను ఏమనుకోవుగదా?

"అడగండీ" అంది లక్ష్మి.

"ఈ అయిదేళ్ళలో నువ్వు ఒక్కసారన్నా నా వల్ల నిజంగా సుఖపడ్డావా?"

గభాలున కామేశ్వరరావు నోరు మూసేసింది లక్ష్మి "ఏం మాటలండీ అవి? మీరేమిటో మీకు తెలీదు. అసలు మన పెళ్ళి ఎలాగయిందో మీకు తెలుసా? మీ ఫ్రెండ్సుతో పాటు పెళ్ళి చూపులకొచ్చిన మిమ్మల్ని చూసి మీ ఫ్రెండుని కాదు మిమ్మల్నే చేసుకుంటానని నేనే మారాం చేయటంవల్ల మావాళ్ళు వచ్చి మిమ్మల్ని అడిగారు తెలుసా!

నివ్వెరపోయి వింటున్నాడు కామేశ్వరరావు.

నా ఆశ నిరాశ కాలేదు. పెళ్ళయిన తరువాత కూడా

ఏ ఆడదాన్ని నెనెలా నెప్పగలను. ఈ మాటలన్నీ ఒక్కసారి నాకు నిజంగా చాలా భయమేస్తుందండీ మీ లాంటి మగవాడిని ఏ ఆడదైన అలవాటు పడితే ఎన్ని జన్మలనైనా వ దులు తుందా!

నన్ను అన్యాయం చేయరు కదూ!

గుండెల మీద వాలిపోయిన లక్ష్మిని ఎలా ఓదార్చాలో అర్థం కాలేదు కామేశ్వరరావుకి.

లక్ష్మి తనని ఇంతగా ఆరాధిస్తుందా! తనలో అంత పురుషత్వముందా! మరి వైజయంతి అలా అందేమిటి?

తప్పంతా తనదేమో. వైజయంతి, వైజయంతిలాగా ఇతర ఆడవాళ్ళు ఉద్యోగ భయం వల్ల తనకు లొంగి పోయారేగాని తనని ప్రేమించి కాదుగా.

ఇదిగో తనని ప్రాణానికి ప్రాణంగా ప్రేమించి పరితపిస్తున్నది ఈ అర్థాంగి లక్ష్మి.

ఈమెని కాదని తనను ఆరాధిస్తున్న భార్యను వదిలి పెట్టి చిల్లర తిరుగుళ్ళకు పాలుపడిన తనదే తప్పు.

వైజయంతి తనకు ధయిర్యంగా వాస్తవం చెప్పి కళ్లు తెరిపించింది.

పక్కమీద అమాయకంగా పడుకొని తనకోసం ఎదురు చూస్తున్న లక్ష్మి మొదటిసారిగా ముగ్ధ మనోహరంగా అనిపించింది కామేశ్వరరావుకి.

మధ్య రాత్రి ఆ గదిలోనుండి వచ్చే లక్ష్మి గొంతును వినగలిగితే వైజయంతి తృప్తిగా నవ్వుకొనేది... లక్ష్మి అంటుంది పరవశంగా "యూ నాటీ బాయ్.. మళ్ళీ మొదటిరాత్రిని గుర్తు చేస్తున్నావ్.. ఊ నువ్వెప్పుడూ ఇంతే ఈ మధ్య ఎందుకుబాబూ పత్యం పెట్టించావు. మరి ఇంక ముందు ఇలా చేస్తే ఊరుకోను".

"చెయ్యను. ప్రామిస్" అన్నాడు. కామేశ్వరరావు చాలాకాలం తర్వాత తృప్తిగా కళ్ళు మూసుకుని తప్పెక్కడుందో తేలిపోయిందిగా ఇపుడు, అని మనసులోనే గొణుక్కున్నాడు.

కామేశ్వరావును గురించి ఆఫీసులో గుసగుసలు బయలుదేరాయి. "బాసు ఇప్పుడు చాలా మారిపోయాడు. సన్యాసం పుచ్చేసుకున్నాడు లాగుంది."

* * *

నెల రోజుల తర్వాత అన్నకు ఉత్తరం రాసింది లక్ష్మి.

అన్నయ్యకు

నమస్కారం. ఆయన ఇపుడు చాలా మారిపోయారు. ఇపుడు పూర్తిగా నా సొంతం నీ చెల్లికి పారింది. పుట్టింది వేశ్య కులంలోనైనా చేసేది ఆ వృత్తే అయినా వైజయంతిగారు నాకు సంసారం ప్రసాదించారు. ఆవిడకీ, ఆ రోజు ఇంటికి వచ్చి నన్ను చెడామడా తిట్టి నా కర్తవ్యం బోధించిన శారదగారికీ ఆజన్మాంతం కృతజ్ఞతలు.

ఇట్లు,
లక్ష్మి ✱



మరొకటి

తమ రెండోపెళ్ళి రోజు సందర్భంగా భార్యతో కులాసాగా తిరుగుదామని బయలుదేరాడు రేవంత్. కాస్త దూరం వెళ్ళాక, "నీకు మరో ఐస్‌క్రీం కొనిపెట్టనా?" అని అడిగాడు భార్యను.

"మరొకటా? మొదటిది ఎప్పుడుకొనిపెట్టారు?" ఆశ్చర్యంగా అంది భార్య.

"క్రిందటి మ్యారేజ్‌డేకు కొని పెట్టాను కదోయ్!" గుర్తు చేశాడు రేవంత్.

—జోకర్ (హైదరాబాద్)


" రుబ్బుడు రోలు రుబ్బుడు రోలే "

ఐనప్పటికీ మీరు క్రొత్త సిపిసి ప్రీమియర్
వెట్ గ్రైండరును యింతవరకు చూచివుండలేదు గదా



తిన్నని విధమైన గ్రైండరు

మీరు చెప్పేది ఒక విధంగా నిజమే కూడా—మూడు వంతుల వెట్ గ్రైండర్లలో, పిండి రుబ్బితే, రుబ్బుడు రోలులో రుబ్బిన మాదిరిగా రాదు - సిపిసి ప్రీమియర్‌లో తప్పించి.

అతి పరామరికతో తయారు చేయబడ్డ యిది, మీ సకల విధములైన అవశ్యకతలను దృష్టిలో వుంచుకొని రూపొందించబడింది.

బాగా ఎక్కువ బరువును భరించగల శక్తివంతమైన బాల్ బేరింగు, సులువుగా కక్కు అరిగిపోని దారుఢ్యమైన రుబ్బుడు పత్రం, దీర్ఘకాలం సేవ చేయ ఆదాయకరమైన సిపిసి ప్రీమియర్ మోటారు, దృఢమైన ఎవర్‌సిల్వర్ బేసిన్, క్రోమియం పూత పూయబడిన భాగములు, సులువుగా శుభ్రం చేసుకొనేందుకు అందమైన బాడీ, కదలకుండా నిశ్చలంగా వుండగలందులకు గొట్టములతో నిర్మించబడ్డ కాళ్ళు. వీటిని పొందివున్నవి సిపిసి ప్రీమియర్ గ్రైండర్లు.



వంచే విధమైన గ్రైండరు

వీటన్నిటికన్నా మిన్నగా : ఒక సంవత్సరం గ్యారంటి.
కోయంబత్తూరు, మద్రాసు, మదురై, తిరుచ్చి, విల్లుపురం, కొచ్చిన్, చిత్తూరు, సికిందరాబాదు, బెంగుళూరు మొదలగు పట్టణాలలో గల మా కంపెనీ శాఖలలోనూ, మరితర ప్రాంతములలో మాచే అంగీకరించబడ్డ వ్యాపారులందరి వద్ద లభించగలవు.

**సిపిసి ప్రీమియర్**

నూతన పసతులు, పురాతన పక్వము సమన్వయంగా ఒనగూడినది.

**సిపిసి (పి) లిట్**

కోయంబత్తూరు-641 030.

OBM-9365 TG

మంచి వెట్ గ్రైండర్ ఎంచుకోవడం ఎలాగో మా కరపత్రం తెలుపుతుంది. మాకు రాయండి. ఉచితంగా పంపిస్తాం.